

మఠంపల్లి మండలం నుంచి తరలివెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

## సీఎం కేసీఆర్ బహిరంగ సభకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు



మేళ్లచెర్వు : హుజూర్‌నగర్‌లో జరిగిన ప్రజా ఆశీర్వాద సభకు తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

మఠంపల్లి, అక్టోబర్ 31 : హుజూర్‌నగర్ నియోజక వర్గ కేంద్రంలో మంగళవారం జరిగిన సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు మండలంలోని అన్ని గ్రామాలు, తండాల నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. తరలివెళ్లిన వారిలో సర్పంచులు, ఎంపీటీసీలు, ఆయా గ్రామ శాఖల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

గరిడేపల్లి : హుజూర్‌నగర్ పట్టణంలో మంగళవారం నిర్వహించిన సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు మండల వ్యాప్తంగా నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. ట్రాక్టర్లు, ఆటోలు, కార్లు, బైక్‌లపై పార్టీ శ్రేణులు వేలాదిగా తరలివెళ్లారు. జై తెలంగాణ, జై కేసీఆర్, జై సైదన్న నినాదాలను మిన్నంటించారు.



గరిడేపల్లి నుంచి సభకు తరలివెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు



పాలకవీడు మండలం రావిపహాడ్ గ్రామం నుంచి సీఎం సభకు తరలుతున్న బీఆర్ఎస్ కార్యకర్తలు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

**PLOT FOR SALE**
★Iconic Infra: హైదరాబాద్ HMDA & DTCP అప్రూవ్డ్ లేఅవుట్ ప్లాట్లు @ శ్రీశైలం హైవే కొత్తూరు, సాగర్ హైవే బొంగులూరు, యాచారం & విజయవాడ హైవేలలో. 9154102338.
NT-320528

**WANTED**
★రక్షణ సెక్యూరిటీ ఫోర్స్ నల్గొండలో షాపింగ్ మాల్స్ కొరకు పని చేయుటకు సెక్యూరిటీ సూపర్‌వైజర్ మరియు సెక్యూరిటీ సిబ్బంది మరియు వాలెట్ పార్కింగ్ డ్రైవర్ అర్జెంటుగా కావలెను. 12 గంటల Duty. సంప్ర: 8500199996, 9866949219
NT-320232

**WANTED**
★రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు :
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.

| | | |
|---|---|---|
| నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635 |
| హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638 |
| మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638 |


# సైదిరెడ్డికి బంపర్ మెజార్టీ ఇవ్వండి

- హుజూర్‌నగర్ అభివృద్ధి బాధ్యత నాది
- అభియోగాలు లేని వ్యక్తి శానంపూడి
- రైతు బంధు దుబారా అన్నోడికి ఓట్లెట్లా వేస్తరు
- ఉత్తమ్‌కుమార్‌రెడ్డివి నీచ రాజకీయాలు
- శపథాలు తప్పా చేసిందేమీ లేదు నాడు మంత్రిగా ఉండి సాగర్ ఆయకట్టుకు నీళ్లు తెచ్చుకోలేని అసమర్థత
- తొమ్మిదేండ్లలో 18 సార్లు సాగర్ నీటిని విడుదల చేసిన ఘనత బీఆర్ఎస్ సర్కార్‌ది
- హుజూర్‌నగర్‌కు ఉప ఎన్నికలే ఉపకారం చేశాయి
- పంటలు కాపాడడానికి సాగర్ ఆయకట్టుకు నీళ్లు వదులుతం
- హుజూర్‌నగర్ ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్



సీఎం కేసీఆర్‌తో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి దంపతులు

సూర్యాపేట, అక్టోబర్ 31 (నమస్తే తెలంగాణ) : హుజూర్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధి బాధ్యత తనదని.. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాల్సిందిగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలను కోరారు. మంగళవారం హుజూర్‌నగర్‌లో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి నేతృత్వంలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభకు సీఎం కేసీఆర్ హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ఉన్నత చదువులు చదివిన వ్యక్తి శానంపూడి సైదిరెడ్డి. నాలుగు దేశాలు తిరిగి అనుభవాన్ని గడించాడు. రాజకీయాల్లోకి వచ్చి హుజూర్‌నగర్‌కు ఉప ఎన్నిక ద్వారా ఎమ్మెల్యే అయ్యాడు. అసలు హుజూర్‌నగర్‌కు ఉప ఎన్నికలే ఉపకారం చేశాయి. నియెజకవర్గం ఏర్పాటైన నాటి నుంచి రానన్ని నిధులు కేవలం నాలుగేళ్లలోనే వచ్చాయి. మళ్లీ ఎన్నికలు వస్తున్నాయి. హుజూర్‌నగర్‌కు ఏమేమి కావాలో అవన్నీ తాను చేస్తానన్నారు. గడ్డాలు పెంచి శపథాలు చేసే ఈ నియోజకవర్గ నాయకుడు ఉత్తమ్ కుమార్‌రెడ్డి మళ్లీ మెజార్టీపై శపథాలు చేస్తున్నాడట.. శపథాలు చేసే నాయకుడు కావాలా? లేక కొట్లాడి నిధులు తెచ్చే సైదిరెడ్డి కావాలో ప్రజలే తేల్చాల్సిన సమయం ఆసన్నమైనదని.. ప్రజలు గెలిచే ఎన్నికే నిజమైన ఎన్నిక. అప్పుడే న్యాయం, మంచి జరుగుతుందని సీఎం అన్నారు.



సభా వేదికపై స్థానిక నాయకులు

### జిల్లా కాంగ్రెస్‌లో మొగాళ్లు లేరు..

దశాబ్దాల తరబడి ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని నాగార్జునసాగర్ ఎడమ కాల్వకు నీటిని వదలకుండా పంటలు ఎండబెట్టిన చరిత్ర గత ఉమ్మడి రాష్ట్ర పాలకులది. నాడు పెద్ద పెద్ద నాయకులం అని చెప్పుకుని ప్రజలను మోసం చేశారే తప్పా అసలు ఇక్కడ కాంగ్రెస్‌లో మొగాళ్లు లేరని సీఎం ఎద్దేవ చేశారు. నిన్న గాక మొన్న జరిగిన చరిత్రను కూడా అబద్దాలుగా చెప్పే పరిస్థితి అన్నారు. నిజం మాట్లాడితే నచ్చదు. హుజూర్‌నగర్‌లో టెయిల్ అండ్, నాన్ ఆయకట్టు పరిస్థితి ఎలా ఉండేదో ఆలోచన చేయాలన్నారు. అంతకు ముందు టెయిల్‌ఎండ్‌కు నీళ్లు రాక కాల్వలపై రైతులు మోటార్లు పెట్టుకున్నట్లు తెలిపారు. తెలంగాణ కాంగ్రెస్ నాయకులు నోరు తెరచి కొట్లాడలే. మాకు ఎందుకు నీళ్లు ఇవ్వరని అడగలేదు. ప్రజలు ఎటు పోయినా పట్టించుకోలేదని దుయ్యబట్టారు. నాడు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, నాయకులు ఆంధ్రా ముఖ్యమంత్రులను నిలదీసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మొన్న నాగార్జున సాగర్ డ్యామ్ నిర్మాణం సమయంలోనే మనకు మోసం జరిగిందని కోదాడ సభలో ఉన్నది ఉన్నట్లు చెబితే ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఎగిరి పడుతున్నడన్నారు. నాగార్జున సాగర్ నెహ్రూ కట్టిండు అంటడు. మరి తాను కట్టినా అని చెప్పినా ఏందంటూ కట్టాల్సిన చోట కట్టలేదు అన్నట్లు చెప్పారు. అంతే కాకుండా ఆనాడు కిరణ్‌కుమార్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు బాజాప్త సీఎంతో కొట్లాడుతున్న సమయంలో ఉత్తమ్ మంత్రిగా ఉన్నడు. కిరణ్‌కుమార్‌రెడ్డి తెలంగాణకు ఒక్క పైసా ఇవ్వనని మాట్లాడితే ఉత్తమ్‌తో సహా కాంగ్రెస్‌లో తెలంగాణ మంత్రులు, ఎమ్మెల్యేలు ఒక్క మగాడు మాట్లాడలేదు. రాజీనామా చేయలేదు. అప్పుడు ఎక్కడికి పోయింది ఉత్తమ్ పౌరుషం అని సీఎం ప్రశ్నించారు.

### సాగర్ ఎడమ కాల్వకు నీళ్లు వదులుతాం..

తొమ్మిదేళ్లలో 18 సార్లు నాగార్జున సాగర్ నుంచి పంటల కోసం నీళ్లు వదిలినట్లు, టెయిల్ ఎండ్‌కు కూడా నిరాటంకంగా నీళ్లు ఇస్తున్నట్లు సీఎం కేసీఆర్ చెప్పారు. పంటలు కోత దశకు వచ్చాయని మరో పది రోజులు సాగర్ కాల్వకు నీళ్లు వదిలితే చేతికి వస్తాయని మీ ఎమ్మెల్యే శానంపూడి కోరుతున్నారన్నారు. ఎమ్మెల్యే కోరిన విధంగానే సాగర్ ఎడమ కాల్వకు విధిగా నీళ్లు వదులుతాం. హైదరాబాద్ పోయిన వెంటనే అధికారులను ఈ విషయమై ఆదేశించనున్నటుల సీఎం తెలిపారు.

రైతు బంధు ఇవ్వొద్దు అన్నోడికి ఓట్లెట్లా వేస్తారు? ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా కేవలం తెలంగాణ రైతుల కోసం రైతు బంధు పథకం ప్రవేశపెట్టి రెండు పంటలకు పెట్టుబడి సాయం చేస్తున్నట్లు సీఎం తెలిపారు. ఈ విషయాన్ని ఐక్యరాజ్య సమితియే ప్రశంసించగా ఇక్కడి కాంగ్రెస్ నాయకుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాత్రం ప్రజలు ట్యాక్స్‌ల ద్వారా కట్టే డబ్బులను కేసీఆర్ రైతు బంధు పేరుతో దుబారా చేస్తుండంటున్నాడు.. మరి అలాంటోడికి ఓటు వేస్తారా అని సీఎం ప్రశ్నించారు. రైతు బంధు ఉండాలా తీసేయాల్నా అని సీఎం అడుగగా ఉండాలంటూ సభికులు ఉవ్వెత్తున చేతులు లేపారు. ఇదే జోష్‌ను కొనసాగిస్తూ నవంబర్ 30న పోలింగ్‌తో గట్టి సమాధానం చెప్పాలని కోరారు. సైదిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి. హుజూర్‌నగర్ నియోజక వర్గ అభివృద్ధి బాధ్యత తనదని సీఎం కేసీఆర్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, ఉన్నత విద్యా మండలి మాజీ సభ్యుడు ఒంటెద్దు నర్సింహారెడ్డి, టీఎస్ఐఐసీ చైర్మన్ బాలమల్లు, కాసోజు శంకరమ్మ, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ జిల్లెపల్లి వెంకటేశ్వర్లు, జడ్పీటీసీలు కొప్పుల సైదిరెడ్డి, జగన్నాయక్, చింతరెడ్డి కళావతీసైదిరెడ్డి, ఎంపీపీలు పార్వతీకొండానాయక్, లక్కమల్ల జ్యోతి, కొత్తమద్ది వెంకట్‌రెడ్డితో పాటు బీఆర్ఎస్ మండలాధ్యక్షులు, శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### హుజూర్‌నగర్ సభ సైడ్‌లైట్స్

నేరేడుచర్ల : ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి నేతృత్వంలో హుజూర్‌నగర్‌లో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు సీఎం కేసీఆర్ హాజరై ప్రసంగించారు. సభా విశేషాలు..

- మధ్యాహ్నం 12 గంటల నుంచే సభా ప్రాంగణానికి బారులు తీరిన జనం
- 2:45కు హుజూర్‌నగర్ చేరుకున్న సీఎం కేసీఆర్
- 2:56 సభా వేదికపై నుంచి ప్రజలకు అభివాదం
- 3:05 గంటలకు సీఎం ప్రసంగం ప్రారంభం
- ఎమ్మెల్యే సైదిరెడ్డి పేరు ఉచ్చారణ సమయంలోనూ అలాగే సాగర్ నీటిని విడుదల చేస్తమని చెప్పిన సమయాల్లోనూ సభికుల హర్షధ్వానాలతో హోరెత్తిన సభ
- 3:35 గంటలకు ముగిసిన సీఎం ప్రసంగం
- సభికులను ఉర్రూతలూగించిన మిట్టపల్లి, సందీప్ కళాబృందం
- సంతోషంతో వెనుతిరగిన గులాబీ శ్రేణులు